


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, అక్టోబరు 10, 2022

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 6 వెల 4/-


### అమ్ముడుబోయిన లీడర్లు కాదు..

# నమ్ముకున్న కార్యకర్తలే ముఖ్యం

## కార్యకర్తల జోలికి ఎవడొచ్చినా ఖబడ్దార్.. కాంగ్రెస్ ప్రచారంలో రేవంత్‌రెడ్డి



చౌటుప్పల్, వార్త మిర్రర్ : తన మంత్రిమండలిలో మహిళలు ఉండడం అరిష్టమని భావించే కేసీఆర్ కి బుద్ధి చెప్పాలంటే మునుగోడు లో కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని గెలిపించాలని కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు.ఆదివారం చౌటుప్పల్ మండలం లోని నాగారం,కొయ్యలగూడెం,పీపుల్ పహాడ్,గ్రామాలలో నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను కించపరిచి కేవలం వారిని వంటింటికే పరిమితం చేయాలనుకుంటున్న పార్టీలు టీ ఆర్ ఎస్ ,బీజేపీ పార్టీలని కానీ ఆడబిడ్డల ఎదుగుదలతోనే దేశం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ పాల్వాయి స్రవంతికి టికెట్టు ఇచ్చి మీ ముందుకు పంపిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని అధిక మెజార్టీతో గెలిపించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెంపపెట్టు లాంటి సమాధానం ఇవ్వాలని మహిళలకు పిలుపునిచ్చారు. గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న రోడ్లు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటికీ మునుగొడు నియోజకవర్గంలో ఉన్నాయని డబల్ బెడ్ రూమ్ హామీ ఇచ్చిన కేసీఆర్ ఒక్క ఇల్లు కూడా పూర్తి చేయలేదని, దళితులకు మూడెకరాల భూమి అని చెప్పి మోసం చేసిన కేసీఆర్ ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నాడో ప్రజలకు చెప్పాలని అన్నారు. మునుగోడు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలన్నారు. పాల్వాయి స్రవంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు అభ్యర్థి పాల్వాయి స్రవంతి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి హరివర్ధన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అంటే ఒక దేవుని స్వరూపం: మంత్రి మల్లారెడ్డి

### దేశ రాజకీయాలకు వచ్చిన కేసీఆర్ ను చూసి మోడీ, అమిత్ షా,కు భయమేస్తుంది

### రాహుల్ గాంధీ చేస్తుంది జోడోయాత్ర కాదు అది చోడోయాత్ర

### ప్రజలను మోసం చేసిన రాజగోపాల్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేదు

చౌటుప్పల్, వార్త మిర్రర్: తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఊరటనిస్తున్నాయని అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ అంటే ఒక దేవుని స్వరూపం అంటున్నారని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో సర్పంచ్ మునగాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మంత్రి మల్లారెడ్డికి ఘనంగా బ్రహ్మరథం పట్టారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి 50 మంది యువకులు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు వారందరినీ పార్టీ కండువాలు కప్పి సాధారణంగా మంత్రి మల్లారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో అడుగుపెట్టిన కేసీఆర్ ను చూసి మోడీ, అమిత్ షా, కు భయం పట్టుకుందన్నారు. కెసిఆర్ ఇస్తున్న సంక్షేమ పథకాలు బిజెపి పాలిత రాష్ట్రాలలో ఇస్తున్నారా అని ప్రశ్నించారు. దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనే బలహీనపడిందని రాహుల్ గాంధీ చేస్తున్న యాత్ర జోడో యాత్ర కాదని. అది చోడో యాత్ర అన్నారు. దేశంలో బిజెపి అవినీతి పాలన చేస్తూ ప్రజలపై పెట్రోల్, డీజిల్, వంటనూనె, రేట్లు పెంచి పెను భారం మోపుతున్నారని మండిపడ్డారు. అలాంటి పార్టీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ఎద్దేవా చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాజకీయ భవిష్యత్తు లేదని. ప్రజలను మోసం చేసిన కోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కేవలం 22వేల కోట్ల రూపాయలు మాత్రమే మిగులుతాయన్నారు. డబ్బుతో అమ్ముడుపోయిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మునుగోడు ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మునుగోడు అభివృద్ధి చెందాలంటే కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యపడుతుందన్నారు. జాతీయ రహదారి నుండి ఆరెగూడెం గ్రామం వరకు, ఆరెగూడెం గ్రామం నుండి సర్వేల్ గ్రామం వరకు రోడ్డు నిర్మాణం వెంటనే ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గతంలో మునుగోడు శాసన సభ్యులుగా ఉన్న తరుణంలో. మునుగోడు ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యులుగా గెలిచి మునుగోడురు ఎంత అభివృద్ధి చేశారు ప్రజలే సమాధానం చెబుతారన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కేవలం ఎన్నికల అప్పుడే కనబడతారని ఎన్నికలు పూర్తికాగానే



నియోజకవర్గానికి ఒక్కసారైనా వచ్చారా అని ప్రశ్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత పార్టీని మునుగోడు ప్రజలను నట్టేట ముంచి డబ్బులకు అమ్ముడుపోయి బిజెపి చెంతచేరి మునుగోడు ఉప ఎన్నికను తీసుకొచ్చారన్నారు. మునుగోడు లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీ మునుగోడులో డిపాజిట్ కూడా రాదన్నారు. మునుగోడు అభివృద్ధి కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని కేవలం కేసీఆర్ నాయకత్వంలో మునుగోడు అభివృద్ధి జరుగుతుందని ప్రజలు నమ్ముతున్నారన్నారు. మునుగోడు గడ్డపై గులాబీ జెండా ఎగురుతుందని. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కీ ప్రజలే అత్యధిక మెజారిటీ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకటరెడ్డి, ఆరెగూడెం గ్రామ ఉప సర్పంచ్ జాల మమత మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎనపల్లి ముత్తిరెడ్డి, నాయకులు హనుమయ్య, అనిల్ రెడ్డి, నాగిరెడ్డి, భూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మునగాల రాఘవరెడ్డి, దుర్గం రాజు, జాల శ్రీశైలం, ఎనపల్లి రంగారెడ్డి, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# మునుగోడులో బీజేపీ గెలవడం చారిత్రాత్మక అవసరం

### కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపెందర్ యాదవ్

చౌటుప్పల్ వార్త మిర్రర్: తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు కేంద్ర పర్యావరణ మంత్రి భుపెందర్ యాదవ్. రాష్ట్రం ఏర్పడితే ఒక కుటుంబం మాత్రమే బాగుపడిందని,ప్రజలు ఇంకా ఎప్పటిలాగానే ఉన్నారన్నారు. తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారనీ, ఆ మార్పు తెచ్చేందుకే నేను ఇక్కడికి వచ్చానన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లెలో అభివృద్ధి, ప్రతి కుటుంబానికి సంక్షేమం అందేలా బిజెపి కట్టుబడి ఉందన్నారు.దళిత బంధు ప్రచారానికి మాత్రమే పరిమితమైందని అందులో కూడా కమీషన్లకు కక్కుర్తి పడి దళితులను మోసం చేసి కేవలం టీఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలను మభ్య పెట్టడానికే పథకాలు ప్రవేశపెడ్తున్నారని, నిజంగా వారి అభివృద్ధి కోసం తీసుకువచ్చిన పథకాలు కావన్నారు. మునుగోడు లో బిజెపి గెలవడం చారిత్రాత్మక అవసరమని తెలిపారు. ఉప ఎన్నిక ద్వారా తెలంగాణలో కుటుంబ పాలనకు మునుగోడు ప్రజలు చరమగీతం పలకాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్, ఎంపీ వివేక్, జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, శాసనసభ్యులు ఈటల రాజేందర్, చౌటుప్పల్ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, నాయకులు ఉడుగు వెంకటేశం గౌడ్, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆప్‌కు బీజేపీ క్యాడర్ రహస్య మద్దతు



ధరమ్‌పూర్, అక్టోబర్ 9: గుజరాత్‌లో చాలా మంది బీజేపీ నేతలు, కార్యకర్తలు తమ పార్టీకి రహస్యంగా మద్దతు పలుకుతున్నారని ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. వారంతా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓటమి చూడాలని కోరుకుంటున్నారని చెప్పారు. గుజరాత్‌లోని వల్సాద్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన ర్యాలీలో కేజ్రీవాల్ మాట్లాడుతూ.. చాలా మంది బీజేపీ నేతలు, కార్యకర్తలు తనను కలిశారని, సొంత పార్టీ బీజేపీని ఓడించేందుకు ఏదైనా చేయాలని కోరారని తెలిపారు. 27 ఏండ్ల బీజేపీ పాలనకు స్వస్తి పలకాల్సిన అవసరము న్నదని కేజ్రీవాల్ పిలుపునిచ్చారు.


## విజయదశమి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

## వార్త మిర్రర్ న్యూస్ ఛానల్

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జి

9199492224 50


## కనబడుట లేదు



ఆర్.అంజయ్య, 65 సం.లు గత కొన్ని రోజులుగా కనబడుటలేదు. తెలిసినవారు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు.

7981459009
9390022153
9866578844

# సకాలంలో బిల్లులు, జీతాలు

**చెల్లింపుల్లో ఆలస్యమైతే సూపరింటెండెంట్లదే బాధ్యత**

**శానిటేషన్, డైట్ మరింత మెరుగుపడాలి**

**రోగులతో దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు**

**వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్**



హైదరాబాద్ : దవాఖానల్లో శానిటేషన్, డైట్ కాంట్రాక్ట్ బిల్లులు, ఆయా సిబ్బందికి వేతనాలను సమయానికి చెల్లించాలని ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశించారు. ఆలస్యమైతే సూపరింటెండెంట్లదే బాధ్యత అని స్పష్టంచేశారు. ఆదివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టీవీవీపీ దవాఖానల పనితీరుపై నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. శానిటేషన్ చార్జీలను ఒక్కో బెడ్‌కు రూ.5వేల నుంచి రూ.7,500కు, డైట్‌చార్జీలను రూ.40 నుంచి రూ.80కి పెంచామని గుర్తు చేశారు. దవాఖానల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలని, రోగులకు నాణ్యమైన భోజనం అందించాలని స్పష్టం చేశారు. డైట్ మెనూను తెలుగులో అందరికీ కనబడేలా ఏర్పాటు చేయాలని, ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఇచ్చే డైట్ వివరాలు పొందుపరచాలని చెప్పారు. శానిటేషన్, డైట్ పర్యవేక్షణ బాధ్యతలను రాష్ట్ర స్థాయిలో ఒక అధికారికి అప్పగించాలని సూచించారు. 171 దవాఖానల్లో ఇప్పటివరకు 152 దవాఖానలకు శానిటేషన్, 162 దవాఖానలకు డైట్ కాంట్రాక్టులు ఖరారయ్యాయని, మిగతావి త్వరలో పూర్తవుతాయని తెలిపారు.

## పేదరికం నిర్మూలన కావాలంటే చదువే ఆయుధం

### స్ఫూర్తి కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : స్ఫూర్తి కళాశాల పేరెంట్స్ మీటింగ్ లో చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన పేద వర్గాలకు చెందిన పిల్లలందరూ చదువుకుని మంచి ప్రయోజకులు అవ్వాలన్నరు. అందరూ పిల్లలను చదివించి మంచి ప్రయోజకులను చేయాలని అన్నారు, రాపర్తి సురేష్ గౌడ్ పిల్లలు చదువుకోవటానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రభుత్వ ప్రోత్సాహం కూడా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు

### ఎంపీటీసీ బొక్క కొండల్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : భువనగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వాల్మీకి జయంతి పురస్కరించుకొని ఎంపీటీసీ బొక్క కొండల్ రెడ్డి వాల్మీకి పూలమాలలు వేసి వాల్మీకిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నరాల వెంకటస్వామి ఉదిత ఆంజనేయులు తిమ్మాపురం స్కూల్ చైర్మన్ మహేందర్ మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు




## ఘనంగా మాన్యువర్ కాన్సిరాం వర్ధంతి

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 10/10 : తెల్కపల్లి మండల కేంద్రంలో మన్యవర్ కాన్షీరామ్ గారి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఎస్పీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నాయకులు నల్లవెల్లి శ్రీను మాట్లాడుతూ మన్యవర్ కాన్షీరాం గారు బహుజనుల కోసం ఎనలేని కృషి చేశారాని,ఆయన కృషి వల్లే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో నాలుగుసార్లు మాయావతి గారు ముఖ్యమంత్రి అయ్యారని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో తెల్కపల్లి మండల బీఎస్పీ కన్వీనర్ రెడ్డపాకుల శివశంకర్,బాలరాజు,పెద్ద కొత్తపల్లి నాగరాజు,రాజేష్,అఖిల్, మహేష్,శివ తదితరులు పాల్గొన్నారు

## రుణమాఫీ చేయని తెలంగాణ ప్రభుత్వాన్ని మునుగోడులో నిలదీద్దాం : బిజెపి నేత నాటి మల్లేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : టిఆర్ఎస్ పార్టీ 2018 సాదారణ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిన 1 లక్ష రూపాయల రుణమాఫీ హామీ ని గత నాలుగు సంవత్సరాలుగా ఊరిస్తూ, ఇప్పటికి ఇంకా పూర్తిగా రుణమాఫీ చేయడం లేదు. మునుగోడు నియోజకవర్గంలో దాదాపు 30,000 మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారు. 300 కోట్లు రిలీజ్ చేస్తే మునుగోడు లో సంపూర్ణంగా రుణమాఫీ చేసే అవకాశం ఉంటుంది. కానీ రుణమాఫీ చేయకుండా మునుగోడు ఉపఎన్నిక ప్రచారం కోసం వస్తున్న తెరాస మంత్రులను, ఎమ్మెల్యే లను, నేతలను ప్రతీ గ్రామంలో నిలదీయాలి. మునుగోడు ఎన్నిక ముగిసే లోపు రాష్ట్రం అంతా రుణమాఫీ జరగాలి అంటే అధికార పార్టీ నాయకులను ప్రతీ ఊరులో అడ్డుకుంటేనే ప్రభుత్వం మీద ఒత్తిడి పెరుగుతుంది. రుణమాఫీ పై నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంటుంది కావున రుణమాఫీ అవ్వని ప్రతి రైతు రైతు కుటుంబాలు ఉప ఎన్నిక ప్రచారానికి వస్తున్న తెరాస నాయకులను ప్రతీ గ్రామము లో ప్రశ్నిద్దాం.

## మంత్రి సబతా ఇంద్రారెడ్డి కృషి తో తూమ్మాలుర్ రోడ్డు మంజూరు



హస్తినాపురం.. వార్త మిర్రర్ : హస్తినాపురం. మహేశ్వరం నియోజకవర్గం లోని శ్రీశైలం హై వే తుమ్మాలూర్ గేటు దగ్గర నుండి వైయ తుమ్మాలుర్ గ్రామం మీదగా మహేశ్వరం వెళ్ళ ప్రధాన జాతీయ రహదారి 765 చాలా కాలం నుండి గుత్తాల మాయంతొ వెడల్పు కూడా తకువగ ఉండడం తొ ప్రజలు వెళ్ళడానికి రావడానికి చాలా ఈబ్బద్ధి గా మారింది.. ఈ విషయాన్ని అభిమాన ప్రియతమ నాయకురాలు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది మంత్రిగారు వెంటనే స్పందిస్తూ రోడ్డు వేడింగ్ లో బాగంగా 1420,00,000 తో డబల్ రోడ్డు మంజూరు చేయడం జరిగింది ఇందుకు కృషీ చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తూమ్మాలుర్ గ్రామ సర్పంచ్ మద్ది సురేఖకరుణాకర్ రెడ్డి మరియు పాలకవర్గం తూమ్మాలుర్ గ్రామ ప్రజల తదితరులు పాల్గొన్నారు



## రామాయణ మహాకావ్యాన్ని మానవాళికి అందించిన మహనీయుడు వాల్మీకి

చిట్యాల వార్త మిర్రర్: నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకిజయంతి పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ ఉన్నతమైన ఆదర్శాలను, మానవతా విలువలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని తెలిపారు. రామకావ్యం వెలుగుల్లో మానవాళి సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని వ్యాఖ్యానించారు. వాల్మీకి గొప్ప కావ్యాన్ని రచించారంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కౌన్సిలర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మంత్రి ఆదేశాలతో మునుగోడు ప్రచారంలో గౌడ సంఘ నాయకులు

హస్తినాపురం... వార్త మిర్రర్ : హస్తినాపురం మునుగోడు బై ఎలక్షన్ల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు.విరసనోళ్ళ శ్రీనివాస్ గౌడ్ గారి పిలుపుమేరకు గౌడ సంఘాల నాయకులు ఈరోజు ప్రగతి భవన్లో కేటీఆర్ గారితో సమావేశం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం గౌడ సామాజిక వర్గానికి చేసిన లబ్ధిలను దృష్టిలో పెట్టుకొని మునుగోడు నియోజకవర్గంలోని గౌడ సామాజిక వర్గానికి, సంఘాల నాయకులు వెళ్లి తెలియజేసి టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు మద్దతు తెలుపవలసిందిగా కోరడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ పల్లె లక్ష్మణ్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉప అధ్యక్షులు బోయపల్లి శేఖరగౌడ్ అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌడ సంఘాల జేఏసీ కో చైర్మన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కూరెళ్ళ వేములయ్య గౌడ్, సమన్వయ కమిటీ అధ్యక్షులు బాలగోని బాలరాజు గౌడ్, గౌడ సంఘాల నాయకులు గౌండ్ల ప్రశాంత్ గౌడ్ కూన వెంకట్ గౌడ్ కే ఎల్ ఎన్ ప్రసాద్ గౌడ్ అంబాల నారాయణ గౌడ్, ఐలి వెంకన్న గౌడ్, నాచుగోని రాజయ్య గౌడ్ బద్దం ధనంజయ్ గౌడ్ సంజయ్ గౌడ్ జ్ఞానేశ్వర్ గౌడ్,సుర్వి యాదయ్య గౌడ్ సిద్దు గౌడ్ అనురాధ గౌడ్, బత్తిని కీర్తి లతా గౌడ్ మమతా గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## మేకల లింగయ్య స్మారక భవనంలో మహాసభల కరపత్రాల విడుదల: సిపిఎం




చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబరు 8నుండి 10వ తేదీ వరకు జరుగనున్న తెలంగాణా రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రధం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ,గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య లు విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండలం కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనం లో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగాన్ని సంఘటిత పర్చడానికి, రైతాంగ సమస్యలు పరిష్కరించడానికి ఈ మహాసభలు ఎంతగానో ఉపయోగప డుతాయని అన్నారు. నవంబర్ 8వ తేదీ న బారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్,అరూరి శీను, నారబోయ్న శ్రీనివాసాలు,కత్తుల లింగస్వామి,రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు , అవిశెట్టి నర్సింహ,రుద్రారపు పెద్దులు,మద్ది లింగయ్య,అక్కనపల్లి నాగయ్య,యెల్లంల వీరయ్య, కూరాకుల అంజయ్య.గునగంటి క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురిగింజ నీతిలా నిర్మలా సీతా రామన్ మాటలు: కప్పాటి పాండురంగారెడ్డి



హస్తినాపురం.. వార్త మిర్రర్ : హస్తినాపురం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్ చేస్తున్న అసత్య ఆరోపణలను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్రంగా ఖండించారు. మోడి దేశ ప్రధాని కాక ముందు భారత దేశం అప్పు 56 లక్షల కోట్ల రూపాయల వుంటే.. మోడీ 8 సంవత్సరాలలో ఆ అప్పును 100 లక్షల కోట్లకు పెంచారు అని విమర్శించారు. తెలంగాణ అప్పుల గురించి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు గురుగింజ నీతీలా ఉన్నాయి అని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సమితి– భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మారుతుండడం పై నిర్మలా సీతా రామన్ జీర్ణించుకోలెక కేసీఆర్ పై అక్కసు వెళ్ళగక్కుతున్నారని కేసీఆర్ మహిళలను గౌరవించలేదని, రాజకీయంగా అవకాశాలు కల్పించలేదని అనడం వారి అవివేకాన్ని తెలియజేస్తుంది అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మహిళల అభ్యున్నతి కోసం తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమము కోసం కళ్యాణ లక్ష్మీ, ఒంటరి మహిళా,వితంతు,కేసిఆర్ కిట్ లాంటి అనేక పథకాలు ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం. మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం శరవేగంగా పయనిస్తున్నది. మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం. రాజకీయాల్లో కూడా మహిళల భాగస్వామ్యం ఇతోధికంగా ఉండాలని భావించి స్థానికసంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. ఫలితంగా ఎంతోమంది మహిళలు నేడు రాజకీయాల్లో రాణిస్తున్నారు. ఇక సంక్షేమ విషయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలపై అక్కసుతో సహాయ నిరాకరణ చేసి రావాల్సిన వాటిని,ఇవ్వాల్సిన వాటిని ఇవ్వక పోయిన ప్రతిఒక్కరూ సంతోషంగా ఉండాలని.. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏండ్లుగా పడిన అవస్థలకు చరమగీతం పాడాలన్న సంకల్పం తో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు భావించారు. అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్ సంక్షేమరాజ్యంగా తీర్చిదిద్దుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిఇంటికీ ప్రభుత్వ ఫలాలు అందించాలన్న లక్ష్యంతో వినూత్న పద్ధతుల్లో సంక్షేమ పథకాలను రూపొందించి విస్తృతస్థాయిలో అమలుచేస్తున్నారు. కేసీఆర్ గారి నేతృత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమాని చూసిన ఇతర రాష్ట్ర ప్రజలు, నాయకులు కేసీఆర్ నాయకత్వాన్న కోరుకోవడం బీజేపీ నాయకత్వాన్ని కదురుగా వుండలేక పోతున్నారు అని కేసీఆర్ ప్రజల నమ్మకాన్ని గౌరవిస్తారు, సాంప్రదాయాన్ని విశ్వసిస్తారు తప్ప క్షుద్ర పూజలు కాదని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.




### ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలే

## మునుగోడులో టిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

### జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలామెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలే టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తాయని అన్నారు ప్రభుత్వం అందజేసిన రైతుబంధు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలు టిఆర్ఎస్ అభ్యర్థిని ఆశీర్వదిస్తారని అన్నారు మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు గుడ మల్ల సతీష్ నరసింహ నాయక్ బాలకృష్ణ పాల్గొన్నారు

## సిపిఐ మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చిట్యాల వార్త మిర్రర్: నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోభారత కమ్యూనిస్టు పార్టీ 24 జాతీయ మహాసభలు విజయవాడ నగరంలో అక్టోబర్ 14 నుండి 18 వరకు జరుగుతున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ తెలిపారు. చిట్యాల లో జాతీయ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలు, జరుగుతున్న ధరల నియంత్రణ, జీఎస్టీ, రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాల అమలు వంటి అంశాలపై చర్చించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అక్టోబర్ 14న జరిగే బహిరంగ సభకు కేరళ, బీహార్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. కావున 14న జరిగే బహిరంగ సభకు పార్టీ సభ్యులు,సా అధిక సంఖ్యలో రావాలని ఆయన పిలుపునిచ్చారు. వాల్ పోస్టర్ ఆవిష్కరణలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వర్కాల. గోపాల్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, నాయకులుబోలుగూరు లింగయ్య, గుండాల సత్తయ్య, మేకల బిక్షం, దేశ గోని బాలరాజు, కడకంచి రామలింగయ్య, ఎస్ అశోక్ పాల్గొన్నారు





## లింగోజిగూడ డివిజన్‌లో ఘనంగా ఈద్-మిలాద్-ఉన్-నబీ ఉత్సవాలు

హస్తినాపురం.. వార్త మిర్రర్ : హస్తినాపురం ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ కామేశ్వర నగర్ కాలనీలో లో మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా ఈద్–మిలాద్–ఉన్–నబీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు . ఈ ఉత్సవాలకు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్–మిలాద్–ఉన్–నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముస్లిం మైనారిటీల అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజల అవసరాలు తెలిసిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ లింగోజిగూడ డివిజన్ మాజీ అధ్యక్షులు కందికంటి శ్రీధర్ గౌడ్ ముస్లిం మత పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ యువకులు బిజెపిలో చేరిక.

### బూడిద బిక్షమయ్య గౌడ్ సమక్షంలో

యాదాద్రి వార్త మిర్రర్ : బొమ్మలరామారం మండలం రామస్వామి తండా గ్రామపంచాయతీ చెందిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన యువకులు బిజెపి పార్టీలో చేరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోటే వెంకటేష్,బోయిన్ పల్లీ రమేష్ నాయక్,%ూ% మోర్చా అధ్యక్షులు దేవ్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారిలో రామస్వామి రైజర్స్ యూత్ అధ్యక్షులు ధీరవద్ సైదులు నాయక్,సురేష్ నాయక్, జగన్ నాయక్, పాండు నాయక్,శంకర్ నాయక్,నరేందర్ నాయక్,విజయ్ నాయక్, వాలు నాయక్,బాలకృష్ణ,ప్రకాష్,శ్రీకాంత్ నాయక్ లు ఉన్నారు.



## వాల్మీకి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్

హస్తినాపురం.. వార్త మిర్రర్ : ఎల్ బి నగర్ నియోజకవర్గం లోని లింగోజిగూడ డివిజన్ వాల్మీకి నగర్ కాలనీ లో ఈరోజు రామాయణ మహాకావ్యం రచయిత వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు మేతర్ సమాజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు రాజుపాల్ సింగ్, ధర్మేందర్,జోగేందర్,సురేందర్, లోకేష్, సంజయ్, గణేష్, శివరాజ్, ముఖేష్,ఆకాష్, సునీల్ పాల్, సుభాష్, హరి నారాయణ సింగ్, పూనమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## చిక్ పెట్ దొన్నె బిర్యాని హౌస్‌ను ప్రారంభించిన ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్

హస్తినాపురం.. వార్త మిర్రర్ : ఎల్బీనగర్ నియోజకవర్గం లోని బి.యన్ రెడ్డి నగర్ మెయిన్ రోడ్డు లో నిర్వాహకులు సాయి లక్ష్మీకాంత్ ఏర్పాటుచేసిన చిక్ పెట్ దొన్నే బిర్యాని హౌస్ ను ఈరోజు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ శాసనమండలి సభ్యులు మధుసూదన చారి గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యతతో కూడిన ఆహారం అందించాలని సూచించారు. అనంతరం నిర్వాహకులు లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాయి కిరణ్,అభినవ్, సాయి గణేష్, మైసూరా రెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు పక్కన విరివిగా పెరిగిన కంప చెట్లను తొలగించరూ

హుజూర్ నగర్ అక్టోబర్ 9 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ నియోజవర్గం నుండి లింగగిరి గ్రామ మునకు వెళ్ళే రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు విరివిగా పెరిగి రోడ్డు సగం వరకు అక్రమించినవి,వాహన దారులకు ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదకరముగా మారినది.వర్షాలు వస్తుండడముతో రోడ్డు కనిపించక వాహన దారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.కావున సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని వెంటనే కంప చెట్లను తొలగించ గలరని వాహన దారులు కోరుతున్నారు లింగగిరి నుండి సర్వారం వెళ్ళే దారిలో వాగు సమీపములో కూడ కంప చెట్లు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నవి.త్వరగా సంబంధిత అధికారులు కంప చెట్లను తొలగించ గలరు ప్రయాణికులు ప్రజలు కూర్చున్నారు



## మాజీ ప్రజా ప్రతినిధికి సన్మానం

హుజూర్ నగర్, అక్టోబర్ 9 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల సంఘం జిల్లా కన్వీనర్ గా నియమితులైన నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన గ్రామ మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ ను టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ చందా సుధాకర్ రెడ్డి లు ఎల్బీనగర్ లోని జన్నారెడ్డి గెస్ట్ హౌస్ లో ఘనంగా సన్మానించారు. మాజీ ప్రజాప్రతినిధుల హక్కుల కోసం సమస్యల పరిష్కారానికి పోరాటం చేయాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకారం వెంకటేశ్వర్లు, మరి నాగేశ్వరరావు, పెండింగ్ గోవింద్ గౌడ్, లాయర్ రమణారెడ్డి, జన్నారెడ్డి వీరారెడ్డి, కొప్పు రామకృష్ణ జింకల భాస్కర్, యారవ సురేష్ ,సైదులు,రవి నాయక్ పాల్గొన్నారు



## ప్రోత్సాహకా పథకం అందించిన మోచి సంఘం

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 9 : కోరుట్ల పట్టణ లో మోచి సంఘం లో పదవ తరగతి ఇంటర్ లో చదివిన మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకా పథకం ఇవ్వడం జరిగింది,పదవ తరగతి 9.7 /10 సాధించిన ఓటరికారి కీర్తి,ఇంటర్ లో 437/470 ఓటరికారి మిత్రజ అధ్యక్షులు రాచర్ల నారాయణ మాట్లాడుతూ భవిష్యత్తు లో ఇలా మెరిట్ సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తాము అని తెలపడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రమేష్ ,కార్యదర్శి రాజు,ప్రసాద్,సాయిలు,పోచయ్య, రాజేంద్రప్రసాద్, సాయి కృష్ణ, రాజబాస్,నారాయణ, పాల్గొన్నారు

# అక్టోబరు 10న జర్నలిస్టుల డిమాండ్స్ డే' ఇండ్లస్థలాల కోసం కలెక్టర్లకు వినతిపత్రాలు : టీడబ్ల్యూజేఎఫ్

హస్తినాపురం... వార్త మిర్రర్ : హస్తినాపురం.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ అక్టోబరు 10న 'డిమాండ్స్ డే' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వొచ్చంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో గత 35 ఏండ్లుగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వలేదని చెప్పారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలను మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లేందుకు 'డిమాండ్స్ డే'ను చేపట్టినట్టు వివరించారు. డిమాండ్స్ డే రోజున ఇండ్లస్థలాలు, ఆర్టీసీ బస్సు పాసులు, టోల్ గేట్ సమస్యలు, జర్నలిస్టు బంధు, రైల్వేపాసులపై కలెక్టర్లకు వినతిపత్రాలు ఇవ్వాలని జర్నలిస్టులకు సూచించారు. కలెక్టరేట్ల ముందు శాంతియుత ప్రదర్శనలు చేయాలని కోరారు. బ్యానర్లు, ఫ్లెక్సీలు, ప్లకార్డులు పట్టుకుని డిమాండ్స్ డేను నిర్వహించాలని ఫెడరేషన్ శ్రేణులకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు విస్తృతంగా పాల్గొనాలని కోరారు . అలాగే జర్నలిస్టులకు ప్రస్తుతం ఆర్టీసీ ఇస్తున్న 75 శాతం రాయితీ సరిగ్గా అమలుకావడం లేదని చెప్పారు. డీజిల్ సెస్, టోల్ గేట్ల ఫీజులతో రాయితీ కేవలం 50 శాతం మాత్రమే అమలవుతున్నదని తెలిపారు. పెరిగిన ధరల నేపథ్యంలో జర్నలిస్టులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, రాయితీని పూర్తిగా అమలుచేస్తూనే బస్సుపాసు సౌకర్యాన్ని జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు కూడా వర్తింపజేయాలని కోరారు. పేదలైన జర్నలిస్టులను ఆదుకునేందుకు 'జర్నలిస్టు బంధు' ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే కరోనా కాలంలో ఎత్తేసిన రైల్వే పాసులను పునరుద్ధరించాలనీ, రాయితీని వంద శాతానికి పెంచాలని కోరారు. ఈ సౌకర్యాన్ని కూడా జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతూ జిల్లా కలెక్టర్లతోపాటు రాష్ట్ర ప్రభుత్వమూ లేఖలు రాసి రైల్వే పాసులను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా మాన్యవర్ కాన్షీరామ్ గారి వర్ధంతి వేడుకలు



ఈరోజు రాజాపూర్ మండల కేంద్రము లో అంబేద్కర్ విగ్రహం దగ్గర బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మాన్యవర్ కాన్షిరామ్ గారి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బీఎస్పీ మండల అధ్యక్షులు కాకరజాల యాదగిరి మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మన్యవర్ కాన్షరామ్ గారు ఆనాడు అట్టడుగు వర్గాల కోసం మనకంటూ ఒక రాజకీయ పార్టీ ఉండాలనే సంకల్పంతో బీఎస్పీ పార్టీని స్థాపించడం జరిగింది. ఆయన చిన్నతనంలోనే అనేక ఇబ్బందులను ఎదుర్కొని ఒక సైంటిస్ట్ గా పని చేయడం జరిగింది.భారతదేశంలోని అతిపెద్ద రాష్ట్రమైనటువంటి ఉత్తరప్రదేశ్ లో 4సార్లు అధికారాన్ని చేజిక్కించుకోవడం జరిగింది. యూపీలో బహుజన సమాజ్ పార్టీ ఏర్పడిన తర్వాత పేదలకు భూములు పంచడం మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ని ప్రవేశపెట్టడం జిల్లాకు ఒకటి మల్టీ నేషనల్ హాస్పిటల్ ని ప్రవేశపెట్టడం ఇలాంటి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మాజీ ఐపీఎస్ అడిషనల్ డీజీపీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు బిఎస్పి పార్టీలోని చేరిన తర్వాత తెలంగాణలో బీఎస్పీ జెండా ఎగరడం ఖాయమని చెప్పడం జరిగింది అలాగే తెలంగాణ రాష్ట్రంలో మునుగోడు ఉప ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ నుండి అభ్యర్థిని బీసీ సామాజిక వర్గానికి చెందిన అందోజు శంకరాచార్య నియమించడం జరిగింది. మరి టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఆధిపత్య రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి మాత్రమే టికెట్లు ఇవ్వడం జరిగింది కానీ బహుజన సమాజ్ పార్టీ మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు బీసీలకు 70 సీట్లు కేటాయిస్తామని చెప్పడం జరిగింది అందులో భాగంగానే ఈరోజు మునుగోడు ఉప ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని ఖరారు చేసిన ఘనత మా రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ సార్ గారిని చెప్పడం జరిగింది. మునుగోడు ఎన్నికల్లో బీఎస్పీ జెండా ఎగరడం ఖాయమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. బీఎస్పీ సీనియర్ నాయకులు కావలి రంజిత్, మిద్దె యాదయ్య, మిద్దె గోపాల్, గువ్వల రవి,వినోద్, శ్రీను, నరేష్, గోవర్ధన్, సత్యం, మహేష్, శంకర్, భాస్కర్, కుమార్, ఉదయ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవరకొండ రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి కంప్యూటర్ ప్రింటర్ బహూకరణ

దేవరకొండ అక్టోబర్ 9 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సేవాసదనంనకు ఆదివారం నాడు జరిగిన కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు, కోశాధికారి తాడిశెట్టి నరసింహ, పంగునూరు లింగయ్య ల శిష్యులు మారం వెంకట్ రెడ్డి అమెరికా, కొండూరు ఆంజనేయులు ఎల్ ఎఫ్ ఎం హెచ్ ఎమ్ లు 40,000 వేల రూపాయల విలువ గలిగిన కంప్యూటర్, ప్రింటర్ ను వారి కార్యాలయంలో అందజేశారు.. ఈ సందర్భంగా కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ 40 వేలు విలువ గల సామాగ్రిలో అందజేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం హాజరైన కార్యవర్గంనకు వెంకన్న రిటైర్డ్ అగ్రికల్చర్, కార్యవర్గ సభ్యులు ప్రాథమిక సభ్యులు హాజరయ్యారు...





## రంగయ్య మృతి బాధాకరం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్

చందంపేట అక్టోబర్ 9 వార్త మిర్రర్ : యూవజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు, కిన్నెర హరికృష్ణ తండ్రి కిన్నెర రంగయ్య శనివారం నాడు మృతి చెందారు.. ఆదివారం నాడు వారి స్వగ్రామం అయిన తెల్దెవరపల్లి వారి నివాసంలో రంగయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ వారి వెంట పీసీసీ కార్యదర్శి %ం% , పీ ఏ సీ ఏస్ చైర్మన్ డా"వేణుధర్ రెడ్డి,పీసీసీ మెంబెర్ , పీ ఏ సీ ఏస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి, చందంపేట ఎంపీపీ పార్వతిచందు నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజరమేష్ యాదవ్, పీ ఏ సీ ఏస్ వైస్ చైర్మన్ లచ్చి రామ్ నాయక్, నేరేడు గొమ్ము మండల కార్యనిర్వాహక అధ్యక్షులు పాపా నాయక్,భారత్, జగన్, గోపాల్, శ్రీకాంత్,రాజు, మొహమ్మద్ మొయిన్ పాషా, అబ్బానాని రమేష్ యాదవ్

# మునుగోడుకు.. మోడీకి.. జరిగే యుద్ధం ఈ ఉప ఎన్నిక

## కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్బీ : మునుగోడుకు మోడీకి జరిగే యుద్ధం ఈ ఉపఎన్నికని కల్వకుర్తి ఎమ్మెల్యే జనగాం ఉప ఎన్నికల ఇన్చార్జి జైపాల్ యాదవ్ అన్నారు.మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన జనగాం ఆరెగూడెం, పుర్లకుంట ,కాషాగూడ గ్రామాలలో పర్యటించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి మునుగోడు ప్రజలకు ఏం చేశాడని ఉప ఎన్నికలకు వచ్చారు.కేవలం రాజగోపాల్ రెడ్డి స్వలాభం కోసమే ఉప ఎన్నికలకు దారి తీశాడని మునుగోడు ప్రజలను మోసం చేసిన రాజగోపాల్ రెడ్డిని ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. తన సొంత లాభాల కోసం బెదిరింపులకు అమ్ముడుపోయి ఈ ఎన్నికలు తెచ్చిందు మళ్లీ ఓట్లు ఆడగడానికి వస్తే తరిమికొట్టాలన్నారు. మునుగోడు లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని దిమా వ్యక్తం చేశారు. మునుగోడు ప్రాంతంలో ఫ్లోరిసిస్ మహమ్మారని భూస్థాపితం చేసిన మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు .మత విద్వేషాలు రెచ్చగొట్టి ఓట్లు కొల్లగొట్టడమే బిజెపి సిద్ధాంతం అని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు ఎదటి తిరుమలేష్, ఎంపీటీసీ గడ్డం రాములమ్మ, టిఆర్ఎస్ నాయకులు మంచాల ఏసు, గడ్డం నరేష్ చిరంజీవి పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వమే దేశానికి శ్రీ రామరక్ష..

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : యావత్ భారత దేశానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీ రామరక్ష అని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు, మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి బొల్లెం సందీప్, వస్కుల వంశీ, ఎర్ర బాబు, వస్కుల మధు, వస్కుల లింగస్వామి, ఎర్ర ప్రకాష్, ఎర్ర సైదులు, ఎర్ర ముత్తయ్య పలువురు సిఎం కేసీఆర్ నాయకత్వానికి ఆకర్షితులై,టిఆర్ఎస్ పార్టీతోనే తమ గ్రామాభివృద్ధి సాధ్యమని టిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతా జరుగుతున్న సంక్షేమ పథకాల అమలు, పేద ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదిరెడ్డి,నాయకులు గంగాదేవి సత్తయ్య,శ్రీకాంత్, రవి తదితరులు పాల్గొన్నారు





## నందనవనంలో కాలనీలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

హస్తినాపురం... వార్త మిర్రర్ : హస్తినాపురం డివిజన్లోని నందనవనం కాలనీలో ఈరోజు మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా బోయ సంఘం నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నందనవనం కాలనీ అధ్యక్షులు జె రాజు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు అనంతరం మాట్లా డుతూ మనసులో పరివర్తన వస్తే మహర్షి కాగలరు అనేదానికి నిదర్శనం వేటగాడు దారి దోపిడీలు చేసి సాధారణ బోయవాడు అద్భుతమైన రామాయణాన్ని రచించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు అరుణ్ బాబు నరేష్ ఆర్టీసీ కృష్ణ మల్లేష్ రెడ్డిమాల కృష్ణ పాల్గొన్నారు



## ఇంటింటి ప్రచారంలో కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

మునుగోడు వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జనగామ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆయన ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. టిఆర్ఎస్ అభ్యర్థి విజయం ద్వారానే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అయితే ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రచారానికి గ్రామస్తుల నుంచి అనుహస్పందన లభిస్తుంది. ఈ కార్యక్రమంలో జనగామ గ్రామ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కల్వకుర్తి నియోకవర్గ అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మృతుల కుటుంబాలకు జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ 20,000/ వేల రూపాయల ఆర్థిక సాయం

కర్తాల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని పలు గ్రామాల్లో మరణించిన మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, గ్రామీణాభివృద్ధి అభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 20000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ముందుగా ఉదయాన్నే ముదివెన్ గ్రామానికి చేరుకున్న జడ్పిటిసి ముదివెన్ గ్రామానికి చెందిన ఈర్లపల్లి లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ఏకాలపు ఎంకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 5000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. తదుపరి ఎక్వాయిపల్లి గ్రామపంచాయతీలోని కిష్టారం పల్లికి చేరుకున్న జడ్పిటిసి ఏదుల వెంకయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 5000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అటు నుంచి నేరుగా కడ్తాల్ గ్రామానికి చేరుకున్న జడ్పిటిసి ఒగ్గు జంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 5000/ వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఇలా ఈరోజు ఉదయం నుంచి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యాన్ని నింపి, వారికి తానున్నానని భరోసా కల్పించారు. ఏ ఆపద వచ్చినా తానున్నానని విషయాన్ని మరిచిపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, సర్పంచ్లు లక్ష్మీ నరసింహ రెడ్డి, యాదయ్య, రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, మంగళపల్లి నరసింహ, ఉప సర్పంచ్లు రామకృష్ణ, వినోద్, వార్డు సభ్యులు బిక్షపతి, మహేష్, నాయకులు వెంకటేష్, పర్వతాలు, శ్రీను, మహేష్, జంగయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు, రమేష్, సురేష్, శ్రీకాంత్, రాజు, కృష్ణ, అంజి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షికి నివాళులర్పించిన దేవరకొండ బిజెపి నాయకులు

దేవరకొండ అక్టోబర్ 9 వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ దేవరకొండ నియోజకవర్గం ఎస్సీ మోర్చా జిల్లా కోశాధికారి నాగిళ్ల సైదులు ఆధ్వర్యంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా పట్టణ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది..మహర్షి వాల్మీకిని ఆదికవి అని కూడా అంటారు అంటే మొదటి కావ్య రచయిత అని అర్థం రామాయణం వంటి మొదటి ఇతిహాసం ఇతనే రచించినందున ఆదికవి అని సంబోధించబడ్డాడు అని బీజేపీ ఎస్సీమోర్చా నల్గొండ జిల్లా కోశాధికారి నాగిళ్ల సైదులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహర్షి వాల్మీకి గొప్ప కవి కావడమే కాకుండా రామాయణంలో చాలా ప్రదేశాలలో సూర్యుడు చంద్రుడు మరియు నక్షత్రరాశులను సరిగ్గా లెక్కించినందున గొప్ప పండితుడు కూడా అతనికి జ్యోతిష్యం,ఖగోళ శాస్త్రంలో కూడా మంచి పరిజ్ఞానం ఉందని ఇది చూపిస్తుంది. పురాణాల ప్రకారం మహర్షి కాకముందు వాల్మీకి పేరు రత్నాకర్ అతను ఒక దోపిడీదారు ఒకసారి అతను నారద మునిని ఎదుర్కొని అతని మాటలు విన్నప్పుడు రత్నాకర్ కళ్ళు తెరిచాడు. అతను సత్య మరియు ధర్మ మార్గాన్ని అవలంబించాడు. అతని కృషి, తపస్సు బలంతో అతను రత్నాకర్ నుండి వాల్మీకి మహర్షి అయ్యాడు అని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య,



పట్టణ ప్రధాన కార్యదర్శిలు జల్దా భాస్కర్, సముద్రాల సహదేవ్,జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్,తిరుపతి గౌడ్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు చండీశ్వర్,బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎర్ర బిక్షపతి,చేనేత సెల్ కన్వీనర్ పున్న వెంకటేష్,జటావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉపఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డికి గుణపాఠం చెప్పాలి

### ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### నాంపల్లి మండలం రేఖ్య తండా,వస్రం తాండలకు చెందిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించన దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రవకుమార్



దేవరకొండ అక్టోబర్ 9 వార్త మిర్రర్ : మునుగోడు ఉపఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డికి మునుగోడు ప్రజలు గుణపాఠం చెప్పాలి అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రవకుమార్ అన్నారు. ఆదివారం నాంపల్లి మండలం రేఖ్య తండాకు, వస్త్రరాం తండాకు చెందిన 30మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బిజెపి కి ఓటేస్తే మోటర్లకు మీటర్లు రావడమే కాకుండా అత్యంత దారుణంగా మోదీ సర్కార్ రూపొందించిన విద్యుత్ సంస్కరణలు, వ్యవసాయ చట్టాలు వస్తాయని హెచ్చరించారు. అవే చట్టాలు అంటూ అమలులోకి వస్తే వ్యవసాయదారులకు గుదిబండలుగా మరాయన్నారు. అంతటితో ఆగకుండా ఇప్పటికే పెరిగిన డీజిల్,పెట్రోల్, వంటగ్యాస్ ధరలతో కుదేలవుతున్న సామాన్యుడి మీద పెనుభారం మోపేందుకు బిజెపి సర్కార్ ప్రణాళికలు రూపొందించిందాన్నారు. సంక్షేమం,అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తో మాత్రమే సాధ్యాపడుతుందన్నారు. అవే పథకాలు దేశవ్యాప్తంగా విస్తరింప చెయ్యాలి అన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమన్నారు. అది మునుగోడు ప్రజల భాగస్వామ్యం తోటే ప్రారంభం కావాలన్నారు. మునుగోడులో ఎగిరేది గులాబీ జెండానే అని ఆయన అన్నారు. బిజెపి చిల్లర రాజకీయాలు చేస్తుంది,ప్రజలు గమనిస్తున్నారు అని ఆయన తెలిపారు. మునుగోడు ఉపఎన్నిక ప్రజల అవసరం కోసం వచ్చిన ఎన్నిక కాదు అని అన్నారు. మునుగోడు ఎన్నిక రాజగోపాల్ రెడ్డి సొంత ప్రయోజనం కోసం వచ్చింది అని ఆయన తెలిపారు. 18000 వేలకోట్ల కాంట్రాక్టులు తీసుకున్న అని రాజగోపాల్ రెడ్డినే ఒప్పుకున్నాడు అని ఆయన తెలిపారు. రాజగోపాల్ రెడ్డి తన ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని అమ్ముకున్నాడు అని ఆయన అన్నారు. రాజగోపాల్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడు అని ఆయన అన్నారు. కేసీఆర్ కి జాతీయస్థాయిలో వస్తున్న ఆదరణ చూసి కుట్రతో తెచ్చిన ఎన్నిక మునుగోడు అని ఆయన తెలిపారు. మునుగోడు అభివృద్ధి కోసం రాజగోపాల్ రెడ్డి ఏ ఒక్క రోజు ప్రయత్నం చేయలేదు అని ఆయన అన్నారు. దేశం చూపు తెలంగాణ వైపు ఉన్నది అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి విషయంలో విఫలమైంది అని ఆయన చెప్పారు. కేసిఆర్ గారిని అవహేళన చేసిన వారంతా నేడు చీకట్లో కలిసి పోయారు అని ఆయన అన్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి వైపే మునుగోడు నియోజకవర్గ ప్రజల చూపు అని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శంకర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు, పార్టీలో చేరిన వారిలో బాధ్య నాయక్, లక్ష్మణ్, హరిలాల్, లచ్చు, రవి,మధు తదితరులు పాల్గొన్నారు.

# దళిత శక్తి ప్రోగ్రామ్ 13వ ఆవిర్భావ వేడుకలు : నర్సింగ్ మహారాజ్

యాదాద్రి వార్త మిర్రర్ : దళిత శక్తి ప్రోగ్రామ్ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దళిత శక్తి ప్రోగ్రామ్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిని చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్ మహారాజ్ మాట్లాడుతూ మాన్యవర్ కాన్షిరామ్ మరణించిన రోజునే ఆయన కన్నీటి నుండి ఉద్భావించింధే దళిత శక్తి ప్రోగ్రామ్ అన్నారు. కాన్షిరాం ఆశయ సాదనకు 2009 అక్టోబర్ 09న డి.ఎస్.పి ఆవిర్భవించిందన్నారు. గత 13 సంవత్సరాలుగా ఎన్నో వడిదుడుకులను ఎదుర్కుంటూ అనేక మంది అమ్ముడుపోని నాయకులను తయారు చేస్తుందన్నారు. ఈ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ ల తరపున పోరాడి వారిని పాలకులుగా తయారు చేసి అసెంబ్లీ, పార్లమెంట్ లకు పంపించడానికే డి.ఎస్.పి నిరంతర పోరాటం చేస్తుందన్నారు. రాజకీయ యుద్ధ కళను అనగారిన వర్గాలకు నేర్పిస్తున్నామని వేల్లడించారు. గత 20 సంవత్సరాలుగా అగ్రవర్ణాలే అధికారం చెలాయిస్తున్న మునుగోడు గడ్డ మీద మొట్టమొదటిసారిగా ఒక అణగారిన వ్యక్తిని భరిలో ఉంచి మునుగోడు ఉప ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీకి పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శివ మహారాజ్, కార్యదర్శి సురేష్ మహారాజ్, వివిధ మండలాల నాయకులు నర్సింగ్



మహారాజ్, మహేష్ మహారాజ్, శ్రీకాంత్ మహారాజ్, నాయకులు ఉప్పలయ్య, శ్రీకాంత్, వెంకటేష్, మహేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## జిన్నారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

హుజూర్ నగర్ అక్టోబర్ 9 వార్త మిర్రర్ ప్రతినిధి : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో గాయకుడు మరియు తెరాస నాయకులు కందుల జానయ్య కుటుంబానికి జిన్నారెడ్డి ఫౌండేషన్ ఛైర్మెన్ జిన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి 15000 రూపాయల ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. జానయ్య కుటుంబం ఆర్థిక స్థితిని తెలుసుకొని ఇంటికి వెల్లి శుభకార్యం నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆర్థిక సహాయం చేసిన జిన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి ని జానయ్య కుటుంబం మీకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని మా ఆర్థిక స్థితి తెలుసుకొని వచ్చిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము అని అన్నారు. పలువురు గ్రామ ప్రజలు శ్రీనివాస రెడ్డి చేసిన సహాయానికి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంచికల్ దిన్న మాజీ సర్పంచ్,న్యాయవాది సుంకర క్రాంతి కుమార్ ,రిటైర్డ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చందా సుధాకర్ రెడ్డి ,న్యాయవాదులు రమణా రెడ్డి చెనగాని యాదగిరి జిన్నారెడ్డి వీరారెడ్డి ,జింకల భాస్కర్ కొప్పు రామకృష్ణ మరియు గ్రామ ప్రజలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# దేవరకొండలో డివిజన్ స్థాయి షటిల్ టోర్నమెంట్ ప్రారంభం



దేవరకొండ అక్టోబర్ 9 వార్త మిర్రర్ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెరుమల్లా జాన్ సౌభాగ్యమ్మ వారి జ్ఞాపకార్థంగా షటిల్ టోర్నమెంట్ పీజే శాంసన్,ధీరజ్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్లో డివిజన్ స్థాయిలో 22 టీంలు పాల్గొంటున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ శ్రీనివాస్, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టీ, సభ్యులతో కలిసి టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం క్రీడాకారులకు ఎంతో అవసరమని తాను కూడా క్రికెట్ ప్లేయర్ నని క్రీడాకారులకు ఎప్పుడు తాను అండగా ఉంటానని ఓడిపోయిన కృంగిపోకుండా రాబోవు రోజులలో గెలవడానికి పోటీపడాలని క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు మసులుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వి టీ మాట్లాడుతూ అతి త్వరలోనే దేవరకొండలో నాలుగు షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్స్ తో స్టేడియం నిర్మాణం అవుతుందని రెండు కోట్ల 51 లక్షలనిధులు మంజూరైనట్టు తెలియజేశారు. ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ కీ దేవరకొండ నియోజకవర్గం క్రీడాకారుల తరపున దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అన్నారు.. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఓ రవికుమార్, ఎండి బాబా, కాశీ మల్ల భాస్కర్, రెండలా మోహన్, వేణు, వెంకట్, శ్రీను యాదవ్ ,జగదీష్ ,వినోద్, తాళ్ల సురేష్, నాగరాజు, పవన్, పృథ్వి, శ్రీను ,బాలాజీ ,సురేష్, వెంకన్న, డాన్స్ మాస్టర్ జగన్ , బాల్ రెడ్డి, అజార్ అలీ, మాకం మహేష్ ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు....

## మిలాద్ ఉన్ నబీ ముబారక్ తెలియజేసిన టిఆర్ఎస్ మండల వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో అంగరంగ వైభవంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో నిర్వహిస్తున్న మా ముస్లిం మైనార్టీ సోదరులకు మహమ్మద్ ప్రవక్త జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ మమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడవాలని సర్వ మానవాళి ని కాపాడటమే తన బాధ్యతని మహమ్మద్ ప్రవక్త సూచించారని వారు తెలిపారు అలాగే మా ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబి పండుగ శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



## మిలాద్ ఉన్ నబీ ముబారక్ తెలియజేసిన అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు వగ్గు మహేష్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో అంగరంగ వైభవంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో నిర్వహిస్తున్న మా ముస్లిం మైనార్టీ సోదరులకు మహమ్మద్ ప్రవక్త జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ మమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడవాలని సర్వ మానవాళి ని కాపాడటమే తన బాధ్యతని మహమ్మద్ ప్రవక్త సూచించారని వారు తెలిపారు అలాగే మా ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్-నబి పండుగ శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038

# మైనార్టీ సోదరులు ప్రార్థనలతో జాగరణ, అన్నదాన కార్యక్రమం

## మిలాద్ ఉన్ నబి వేడుకలు.. ప్రవక్త పుట్టినరోజు వేడుకలు



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో అంగరంగ వైభవంగా ప్రవక్త పుట్టిన రోజు వేడుకలు ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు. శనివారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలతో జాగరణ. ఆమనగల్ లో భారీ ర్యాలీ, అన్నదానం. నవతెలంగాణ-ఆమనగల్ ఆమనగల్ కడ్తాల్ తలకొండపల్లి మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో శనివారం రాత్రి ఆయా ప్రాంతాల్లోని మస్జిద్ లలో ప్రత్యేక ప్రార్థనలతో జాగరణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమనగల్ జామా మస్జిద్ సదర్ మహమ్మద్ మాసూమ్ ఆధ్వర్యంలో ముస్లిం యువకులు మక్క మదీన ప్రతిమలతో ఆమనగల్ పట్టణంలోని ప్రధాన కూడల్లతో పాటు స్థానిక జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక షాదీఖానా వద్ద పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, ఎస్సీ ఎస్టీ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు నేనావత్ పత్య నాయక్, తదితరులు పాల్గొని ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నబి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయా మస్జిద్ కమిటీల అధ్యక్షులు గౌస్ మైనొద్దీన్, ఖాదర్ ఖాద్రీ, జామా మస్జిద్ కమిటీ సభ్యులు జబ్బార్, నయ్యూం, అఫ్జల్, జానీపాషా, జహంగీర్, చాంద్, మాజీ సదర్ జహంగీర్, రజ్జాక్, ఖుద్దూస్, ఖాజా, మజీద్, బాబా, అక్రమ్, రఫీఖ్, హఫీజ్, కలీం, అలీం, మూసా, షోయేబ్, సోహెల్, ఇమ్రాన్, అలీం, గౌస్, అసద్, అంజుం, సమీర్, అజ్గర్, ఇస్మాయిల్, షబ్బీర్, ఇర్షాద్, అహ్మద్, రఫీఖ్, యూసుఫ్, అన్వర్, మూసా, ఫిర్ దోస్, అక్బర్, జునేద్, ఆర్ఫాత్, మసి. ఫసి తదితరులు పాల్గొన్నారు

# జడ్పిటిసి అనురాధ పత్య నాయక్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న కొమరం భీమ్ విగ్రహని పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరియాదవ్ గారు మాట్లాడుతూ జల్, జమిన్, జంగల్ హమారా కోయి హాత్ నై లగానా అనే నినాదాలు ఇస్తు ప్రజలను చైతన్యం పరిచ్చిన గొప్ప వేక్తి,7వ నిజామ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ దోపిడి, హత్యాచారాలు, ఆకృత్యాలను, మహిళలపై దాడులను సహించలేని కొమరం భీమ్ నిజామ్ చట్టాలను వ్యతిరేకంగా గోండు జనాలను జాగ్రుతం చేసి ఎకతాటిపై నడిపిస్తూ గుండు జనానికి నాయకత్వం వహిస్తూ విరోచిత పోరాటాలు చేసి నిజం ఆకృత్యాలను ఎండగడుతూ నిజం సర్కార్ని గడగడలాడించిన గోండు దాదా కొమరం భీమ్ వారి ఆశయాలను కొనసాగే విధంగా మా వంతుగా ముందుకు తీసుకెళ్తానని ఆదివాసీ ముద్దు బిడ్డ గోండు కొమరం బీముడు పోరాట యోధుడు అన్ని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు పత్య నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్ ,ఎంపీటీసీ కుమార్,డైరెక్టర్లు సుభాష్, రమేష్, నాయకులు వెంకటయ్య, గుత్తి బాలస్వామి, భీమయ్య, ఆంజనేయులు,



ఈశ్వర్, పరమేష్,సాయిలు,వెంకటేష్, భాస్కర్,మల్లేష్,రమేష్, నరేందర్,ప్రసాద్,శివ, శ్రీను, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# కాన్సిరాం వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించిన ప్రజా సేవకుడు పాపిశెట్టి రాము



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టన కేంద్రం లోని శ్రీశైలం-హైదరాబాద్ హైవేరోడ్డు పైన అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర వాల్ పోస్టర్లను విడుదల చేసిన సామాజిక ఉద్యమ & జాతర నిర్వహకులు, నాయకులు అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర కో-ఆర్డినేటర్ జి.సుధాకర్ ఆద్వర్యంలో నిర్వహించిన వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆమనగల్లు జడ్పిటిసి అనురాధ పత్యనాయక్ రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ పత్యనాయక్, సామాజిక సేవా ఉద్యమ జెఏసి నాయకులు మెడికల్ షాప్ పాపిశెట్టి రాము, అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర ఇంచార్జి కెశమల్ల బిక్షపతి, గౌని నవిన్ గౌడ్, జాతర రథం ఇంచార్జి రాకేష్, జాతర సాంస్కృతి కకళాకారుల ఇంచార్జి జగన్, గోరటి యాదయ్య, దప్పు రఘు రాములు మాజీ ఎంపీపీ తలకొండపల్లి, తెలంగాణ ప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి ఆర్ ఏ, హెచ్ ఆర్ సి ఆర్గనైజర్ కొమ్ము తిరుపతి, వంకేశ్వం భీమయ్య ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం పౌండర్, డాక్టర్ వల్కాల శేఖర్ బహుజన సేనా జిల్లా అధికార ప్రతినిధి, చింతలపల్లి సర్పంచ్ మంజుల & కొప్పు యాదయ్య జాతర నిర్వహకులు, సింగంపల్లి సర్పంచ్ అమనగంటి నర్సింహ్మ, ఎస్.చెన్నయ్య, లండం యాదయ్య, వితాయిపల్లి రమేష్, దొక్కా పురుషోత్తం దళిత బహుజన నాయకులు, కె.జగన్, శివ, నర్సింహ్మ, కె.యాదగిరి, కె.రాములు, దప్పు మహేష్, ఊరుకొండ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు,ఈనెల అక్టోబర్ 14.వ తేదిన ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్ లో ఉదయం:11-00 గం.ల నుంచి సాయంత్రం వరకు నిర్వహించడం జరుగుతుంది అని జాతర కోఆర్డినేటర్ జి.సుధాకర్ తెలిపారు ఈ యొక్క అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర కార్యక్రమనికి...అంబేద్కర్ పూలే అభిమానులు అన్ని వర్గాల ప్రజలు సంఘలు విద్యార్థి, యువజన, మహిళ, కుల, ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు మేధావులు, కవులు, కళాకారులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు, దళిత బహుజనులు అందరూ పాల్గొని జయప్రదం చేయగలరని తెలిపారు

# దామరంచ పల్లెలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక



రేగొండ : వార్త మిర్రర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయితే ప్రకాష్ రెడ్డి , భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం రేగొండ మండలం దామరంచపల్లి గ్రామంలో రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ గా ఎన్నుకోవడం జరిగినది. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మొట్టే కిరణ్ పటేల్, ఉపాధ్యక్షుడిగా జూపాక మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కాడపాక తిరుపతి, కార్యదర్శిగా కూనూరు రఘుపతి, కోశాధికారిగా బొట్ల రమేష్, కార్యవర్గ సభ్యులుగా దొనికల రమేష్, ఇనుముల రవీందర్ రెడ్డి, ఇనుముల ఆదిరెడ్డి, ఎడ్డే దేవరాజు, ఎండి అంకుష్, ఎండి రాజ మహమ్మద్, ఇనుముల రామ్ రెడ్డి, కాడపక విజేందర్, కడప రాజు, బుల్లె పెల్లి యాదగిరి, గంగారబోయిన పాణి, ఆకుల యాదిరెడ్డి, ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కౌడగాని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి పత్తి తిరుపతి, మండల నాయకులు మేకల బిక్షపతి, కాసేట్టి రాజయ్య, బొమ్మ కంటి రవి, రేగొండ గ్రామ అధ్యక్షుడు బొల్లంపల్లి చంద్రమౌళి, సీనియర్ నాయకులు బోట్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అండగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## చెడు అలవాట్లకు దూరంగా ఉండి యువత అన్ని రంగాల్లో రాణించాలి

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం ఈదమ్మ బండ తండలో యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన ఐక్యత చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువతరం చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్, జగన్, రమేష్, రాహుల్ సూచించారు. వెల్దండ మండలం ఈదమ్మ బండ తండాలో ఆదివారం ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన క్రికెట్ కిట్లను వారు క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువును నిర్లక్ష్యం చేయకుండా చదువుతోపాటు క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహిస్తే వారిలో దాగివున్న నైపుణ్యతను వెలికి తీయవచ్చని అన్నారు. దీంతో వారు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో



అంచలంచలుగా ఎదిగి పుట్టిన గడ్డకు పేరు తెచ్చే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. క్రీడల్లో రాణించిన యువత స్పోర్ట్స్ కోటాలో రాష్ట్రస్థాయిలో, కేంద్ర స్థాయిలో ఉద్యోగాలు పొందిన సందర్భాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి ఉపసర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ లాలునాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమురం భీం వర్ధంతి



పరకాల : వార్త మిర్రర్ : స్వర్గీయ. కొమురం భీం వర్ధంతిని పురస్కరించుకుని పరకాల ఎమ్మెల్యే. చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో బిఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను అధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు పాల్గొని, కొమురం భీం చిత్రపటానికి పూలమలలువేసి ఘనంగా నివ్వాలర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు. ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన ఆలుపెరుగని వీరుడు స్వర్గీయ. కొమురం భీం అడవి బిడ్డల హక్కుల కోసం నిజాం సైన్యంతో కోట్లాడిన గోండు బొబ్బిలి కొమురం భీం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ - రేగురి విజయపాల్ రెడ్డి, పిఏసిఎస్ మధారం చైర్మెన్ నల్లెల్ల లింగమూర్తి, మునిసిపల్ కౌన్సిలర్లు , బిఆర్ఎస్ నాయకులు, అనుబంధ సంఘాల బాధ్యులు పసుల లావణ్య రమేష్, శనిగరపు రజినీనవీన్, కో ఆప్షన్ సభ్యులు ఎండీ.షబ్బీర్ అలీ, ఏఎంసి డైరెక్టర్ నక్క చిరంజీవి, యూత్ అధ్యక్షుడు మొలుగురి శ్రీను, బొచ్చు వెంకటేష్, బొచ్చు జెమినీ, ఒంటేర్ దినేశ్ చంద్ర, సూధమల్ల రమేష్, బండి రమేష్, రామ్ లక్ష్మన్, బోట్ల నరేశ్, ఏకు రఘుపతి, పసుల నాగరాజు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## పరామర్శించి సహాయం అందించిన డాక్టర్ పత్యా నాయక్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో 6,వ వార్డు గుర్రంగుట్ట లోని బుడుముంకల గల్లీలోని నిరుపేద అయినటువంటి 21 సంవత్సరల యువకుడు అనా రోగ్యంతో చనిపోయాడు వారి కుటుంబాన్ని మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు డా,పత్యా నాయక్ పరామర్శించి బి ఆర్ ఎస్ పార్టీ తరపునుండి 3000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో 6 వ వార్డు మాజీ వార్డ్ మెంబర్ పూసల సత్యం, వడ్డే వెంకటేష్, కొమ్ము ప్రసాద్, రమేష్ నాయక్, వరికుప్పల శీను,దేరంగుల సాయి, తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు



## కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో జిల్లా పరిషత్ కార్యాలయంలో కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు వేడుకల్లో భాగంగా కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గుత్తి బాలస్వామి సీనియర్ టిఆర్ఎస్ నాయకులు. మాజి వార్డ్ నెంబర్ వసుప్పుల సాయిలు. పూసల భాస్కర్. మల్లేష్ నాయక్. డైరెక్టర్ రమేష్ నాయక్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## చిన్నారిని ఆశీర్వదించిన వరికెల కిషన్‌రావు

పరకాల: వార్త మిర్రర్ : నడికూడ వాస్తవ్యులు నేటి దాత్రి రిపోర్టర్ రజినీకాంత్ - రాణి దంపతుల పుత్రిక కు నూతన వస్త్ర,ఫల, పుష్పాలంకరణ మహోత్సవం సందర్భంగా చిన్నారి నిత్యశ్రీ ని ఆశీర్వదించిన తెలంగాణ బిసి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరికెల కిషన్ రావు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వాంకే రాజు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద బీమా రెండు లక్షల రూపాయల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

మడుగుల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండలం నల్లచెరువు గ్రామ రమేష్ ఇటీవలే బైక్ ప్రమాదంలో పరమపదించారు వారికి టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందు వలన వారికి ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2,00,000 రూపాయల చెక్కును రమేష్ భార్య రజితకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది. సర్పంచ్ మాలతి కృష్ణ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి టీఆర్ఎస్ నాయకులు పవన్ కుమార్ రెడ్డి బక్కయ్య చంద్ర య్య ధర్మ రెడ్డి ఆరోగ్య రెడ్డి అచ్చయ్యా చాలమంద సుబ్బయ్య యాదయ్య పాల్గొన్నారు




## విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి: రాజ్యలక్ష్మి

వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు బానిస అవ్వకుండా మనమందరము తగిన పాత్ర వహించాలని, డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు ప్రజలకు తెలియజేసి దానీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వినాయక నగర్ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో నేరేడ్మెట్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత డ్రగ్స్ కు బానిస అవ్వడం వల్ల వారి భవిష్యత్తు కోల్పోతున్నారని తెలిపారు. నేరేడ్మెట్ సిఐ నరసింహస్వామి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు వారి కదలికలపై నిఘా ఉంచాలని తెలిపారు. డ్రగ్స్ వాడితే పోలీస్ తీసుకునే చర్యలు గురించి, డ్రగ్ సప్లైర్స్, పెడల్లర్స్ మీద కఠిన శిక్షలు ఉంటాయని తెలియజేశారు. ఎస్ ఐ బాలస్వామి, సంతోష్, వివిధ పార్టీల నాయకులు పిట్టల శ్రీనివాస్, సంతోష్, ఫరీద్, చందు, ఉప్పల ఓం ప్రకాష్ , వుడుత నవీన్, యువజన సంఘ సభ్యులు, నాయకులు,యువత, స్థానిక ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు

### మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్లా ప్రభాకర్ రెడ్డి అన్నారు.మండలంలోని సర్వేలు గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 30 కుటుంబాలు ఆదివారం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.సందర్భంగా ఆయన గులాబీ కండువాలు కట్టి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టెల బిక్షపతి, ఎంపీటీసీ ఈసం యాదయ్య, టిఆర్ఎస్ జిల్లా నాయకులు వీరమల్ల వెంకటేశం పాల్గొన్నారు.

## రాజన్న రాజీనామాతో మునుగోడుకు కెసిఆర్ దిగొచ్చిండు..

### ఇంటింటి ప్రచారంలో కోమటిరెడ్డి లక్ష్మి



సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్ : రాజన్న రాజీనామా తోనే మునుగోడుకు కేసీఆర్ దిగొచ్చిండని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి అన్నారు.ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మునుగోడు అభివృద్ధి కోసమే రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ కి రాజీనామా చేసి బిజెపిలో చేరారని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా అనంతరం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. గట్టుప్పల్ ను నూతన మండలంగా ప్రకటించిందని వివరించారు. నూతన పెన్షన్లు గిరిజనుల రిజర్వేషన్ గిరిజన బంధు వంటి కొత్త పథకాలను తీసుకొచ్చిందన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో రాజగోపాల్ రెడ్డి ని గెలిపిస్తే రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. బిజెపిని గెలిపిస్తే మరింత భవిష్యత్తు ప్రజలకు వస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోన్ రెడ్డి నర్సింహ,ఉప్పల లింగస్వామి,బద్దం యాదయ్య,వంగరి రఘు,గొల్లూరి యాదగిరి, రాచకొండ గిరి,ఉప్పల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదవులకు రాజీనామా చేసి ఇతర పార్టీలకు పోవాలి



### యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అందెనరేష్ యాదవ్

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : పదవులకు రాజీనామా చేసి ఇతర పార్టీలకు పోవాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అందె నరేష్ యాదవ్ అన్నారు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నుండి పదవులు పొందిన ఎంపిటిసిలు సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,తన పదవికి రాజీనామా చేసి ఇతర పార్టీలకు పోవాలని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులు పొంది డబ్బులకు అమ్ముడుపోతున్న నాయకులు రాజీనామా పత్రాన్ని అమలు చేసి పోవాలన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్బన గోని ముకేశ్,చిలువేరు జున్ను,పి కృష్ణ.,పేరోజ్,చరణ్,పల్లె జంగరెడ్డి,శివ.సంజీవ. బల్గూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు

## చిన్ననాటి మిత్రుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రం లో SSC 1999–2000 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ ఆవరణలో అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వారి జ్ఞాపకాలను చిన్ననాటి అనుభూతులను గుర్తుచేసుకొని చాలా సంతోషంగా జరుపుకున్నారు.అనంతరం గురువులను మల్లేశ్వరి, ఫనిహర్,కృష్ణమూర్తి, సత్యనారాయణను సన్మానించి గౌరవించుకున్నారు.ఈ కార్యక్రమంలో కాజన సతీష్ చారి,గుంటి మురళి,పగడిమర్రి సుమన్,పెద్దగోని రవి,దోర్నాల శ్రీధర్,రాసమల్ల ఆంజనేయులు,రాసమల్ల ప్రవీణ్,రాచకొండ రమేష్, చిలువేరు సతీష్,చిలువేరు నరసింహ తదితరులు పాల్గొన్నారు



## బిజెపి కుట్రలను తరిమికొట్టి కుసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపియాలి

**బిజెపి కి ఓటు వేస్తే మోటర్లకు మీటర్లు తప్పవు**

**సంక్షేమం, అభివృద్ధి టిఆర్ఎస్ తోటే సాధ్యం**

**టిఆర్ఎస్ లోకి కొనసాగుతున్న వలసల జాతర**

**టీఆర్ఎస్ అభ్యర్థి వైపే మునుగోడు నియోజకవర్గ ప్రజల చూపు**

**ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని**




సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : బిజెపి కుట్రలను తరిమికొట్టి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపియాలని మునుగోడు ఉప ఎన్నికల ఇన్చార్జ్ ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నారాయణపురం మండలంలోని లచ్చమ్మగూడెం, చిల్లపురం, డాకు తండా, కొర్ర తండా గ్రామాలలో పర్యటించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిజెపి కి ఓటేస్తే మోటర్లకు మీటర్లు రావడమే కాకుండా అత్యంత దారుణంగా మోదీ సర్కార్ రూపొందించిన విద్యుత్ సంస్కరణలు, వ్యవసాయ చట్టాలు వస్తాయని హెచ్చరించారు.పెరిగిన డీజిల్,పెట్రోల్,వంటగ్యాస్ ధరలతో కుదేలవుతున్న సామాన్యుడి మీద పెనుభారం మోపేందుకు బిజెపి సర్కార్ ప్రణాళికలు రూపొందించిందాన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తో మాత్రమే సాధ్యాపడుతుందన్నారు.అవే పథకాలు దేశవ్యాప్తంగా విస్తరింప చెయ్యాలి అన్నది కేసీఆర్ సంకల్పమన్నారు.మునుగోడు ఉపఎన్నిక ప్రజల అవసరం కోసం వచ్చిన ఎన్నిక కాదని రాజగోపాల్ రెడ్డి సొంత ప్రయోజనం కోసం వచ్చిన ఎన్నికని తెలిపారు.కేసీఆర్ జాతీయస్థాయిలో వస్తున్న ఆదరణ చూసి కుట్రతో తెచ్చిన ఎన్నిక మునుగోడు అని ఆమె తెలిపారు.మునుగోడు అభివృద్ధి కోసం రాజగోపాల్ రెడ్డి ఏ ఒక్క రోజు ప్రయత్నం చేయలేదు అని పేర్కొన్నారు. కేసిఆర్ అవహేళన చేసిన వారంతా చీకట్లో పోయానన్నారు.మునుగోడు నియోజకవర్గ ప్రజలు టీఆర్ఎస్ అభ్యర్థి వైపే మొగ్గు చూపుతుందన్నారు.టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బిక్కు నాయక్, ప్యాక్స్ చైర్మన్ గూదే బాలనర్సయ్య, బీరప్ప,గణేష్, చారి,పంతం కృష్ణ,జింకల రామ కృష్ణ,సత్యనారాయణ, రవీందర్ నాయక్, హరి నాయక్, పాచ్య నాయక్, రామ కృష్ణ, నర్సింహులు, భాను తదితరులు పాల్గొన్నారు



## ప్రత్యక్ష పన్ను వసూళ్లు 24% వృద్ధి

న్యూఢిల్లీ, అక్టోబర్ 9: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని తొలి ఆరు నెలల్లో ప్రత్యక్ష పన్ను వసూళ్లు దాదాపు 24% పెరిగాయి. ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 8 వరకు స్థూలంగా మొత్తం రూ.8.98 లక్షల కోట్లు వసూలైనట్టు కేంద్ర ఆర్థిక శాఖ ఆదివారం వెల్లడించింది. నిరుడు ఇదే కాలంలో వసూలైన ప్రత్యక్ష పన్నుల కంటే ఈసారి 23.8% అధికంగా వసూలైనట్టు స్పష్టం చేసింది. కార్పొరేట్ పన్నులతోపాటు వ్యక్తిగత ఆదాయ పన్నులను ప్రత్యక్ష పన్నులుగా పేర్కొంటారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర ప్రథమార్థంలో కార్పొరేట్ పన్ను వసూళ్లు 16.74%, వ్యక్తిగత ఆదాయ పన్ను వసూళ్లు 32.30% పెరిగినట్టు ఆర్థిక శాఖ వివరించింది. రిఫండ్ల సర్దుబాటు తర్వాత నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.7.45 లక్షల కోట్లుగా నమోదయ్యాయని, ఏడాది క్రితం ఇదే కాలంలో వచ్చిన నికర వసూళ్ల కంటే ఇది 16.3% అధికమని, బడ్జెట్ అంచనాల్లో ఈ వసూళ్లు 52.46 శాతానికి సమానమని పేర్కొన్నది. ప్రత్యక్ష పన్ను చెల్లింపుదారులకు ఈ ఏడాది ఏప్రిల్ 1–అక్టోబర్ 8 మధ్య కాలంలో రూ.1.53 లక్షల కోట్లు రిఫండ్ చేశామని, నిరుడు ఇదే కాలంలో రిఫండ్ చేసిన మొత్తం కంటే ఇది 81% ఎక్కువని తెలిపింది.



## దీర్ఘాయుష్మాన్‌భవ..
## పెరిగిన భారతీయుల ఆయుర్దాయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 9: భారతీయుల సగటు జీవితకాలం ఏటేటా పెరుగుతున్నది. ప్రజల జీవన విధానాల్లో వచ్చిన మార్పులతో ఆయుర్దాయం ఈ ఏడాది నాటికి 70 ఏండ్లకు చేరింది. ఐక్యరాజ్యసమితి చెప్పిన వాస్తవమిది. 1950లో 35.21 సంవత్సరాలుగా ఉన్న సగటు భారతీయుడి ఆయుష్షు 2100 నాటికి గణనీయంగా మెరుగై 81.96 ఏండ్లకు చేరుతుందని అంచనా వేసింది. వైద్య సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారం, ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని, ఆయుష్షును కూడా పెంచుకొంటున్నారని వెల్లడించింది. ఈ 150 ఏండ్ల వ్యవధిలో ఆయుర్థాయం మెరుగుదల విషయంలో అమెరికా కంటే మనమే మెరుగ్గా ఉన్నాం. **ఆయుర్దాయం పెరుగుదలకు కారణాలివీ :** గతంలో పోలిస్తే ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వచ్చాయి. మంచి ఆహారం తీసుకోవడం వంటివి దోహదం చేసింది. శుద్ధమైన నీరు, యాంటి బయాటిక్స్, వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చాయి. వ్యాయామం, తెలివైన జీవనశైలి నిర్ణయాలు తీసుకొంటున్నారు. పారిశుద్ధ్యం పెరిగింది. శిశు, ప్రసూతి మరణాలు తగ్గాయి.



## ప్రజా శ్రేయస్సు ఏ ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

రాగాయిపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని రాఘాయిపల్లి గ్రామానికి చెందిన సామ రాములు గతకొన్ని రోజులుగా కిడ్నీవ్యాధితో బాధపడుతు ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సామ రాములును ఆదివారం ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు పరమార్శించి ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేసిన అయిదు వేల రూపాయలను బాధితునికి ఫౌండేషన్ సభ్యులు మాజీ సర్పంచ్ రామచంద్రయ్య .కొండల్ చాంద్ పాషా చెన్నయ్య వార్డు సభ్యులు .రాజు .జగన్ చంద్రశేఖర్ అందజేశారు బాధితునికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు సందర్బంగా బాధితుడు సామ.రాములు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి . రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు

## పేద ప్రజల ఇంటికలను నెరవేరుస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్

### జడ్పిటిసి ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మాణం అవుతున్న 50 పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన 1) మల్లికబేగం ఇంటి నిర్మాణానికి సిమెంట్, ఇటుక, డేస్ట్, తన ట్రస్ట్ ద్వారా ఇప్పించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన మల్లికబేగం కుటుంబ సభ్యులు వెంకటేశ్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అజీజ్ నా యకులు వద్దే రాజు తదితరులు పాల్గొన్నారు



## మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన తోటగిరి యాదవ్ వైస్ చైర్మన్ మార్కెట్ యార్డ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 9 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలో మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజును పురస్కరించుకొని జరుపుకునే మిలాద్ ఉన్ నబీ పండుగ అందరికీ సంతోషాన్ని ఆయురారోగ్యాలతో ఉండాలని సోదర సోదరీమణులందరికీ ఈద్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లిం సోదరులతో భారీ ర్యాలీ లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్ ఆమనగల్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ అధ్యక్షులు పత్య నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి టిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ మాజీ వార్డు సభ్యులు సాయిలు పరమేష్ యూత్ అధ్యక్షుడు వద్దే వెంకటేష్ నరేందర్ నాయక్ భీమయ్య మజీద్ కమిటీ అధ్యక్షులు మాసూం ఖుద్దూస్ పాష రజాక్ బాయ్ అప్సర్ ఖాదర్ కరీం తదితరులు పాల్గొనడం జరిగింది

## కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేయాలి

### కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి చినుకని మల్లేష్ యాదవ్



చౌటుప్పల్ వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం గొల్ల కురుమల పట్ల అనుసరిస్తున్న విధానాలను వెంటనే మార్చుకోవాలని, నగదు బదిలీ పేరుతో ఖాతాలను ఫ్రీజ్ చేయడం సరికాదని అన్నారు కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి చినుకని మల్లేష్ యాదవ్. తెలంగాణ ప్రభుత్వం గొల్ల కురుమల పట్ల వివక్ష చూపుతుందని తక్షణమే ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే గొల్ల కురుమల ఆగ్రహం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఖాతాలను ఫ్రీజ్ చేయడం వల్ల తమ సొంత డబ్బులను కూడా తీసుకోలేక సతమతమవుతున్నారని,అందని ద్రాక్షాలాగ ఊరిస్తున్న ప్రభుత్వ తీరు మార్చుకోవాలని అన్నారు.ప్రభుత్వ తీరుతో నియోజకవర్గ వ్యాప్తంగా గొల్లకురుమలు ఆక్రోశంతో ఉన్నారని, కేసీఆర్ కి యాదవుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.



## కెసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆరేగూడెంలో టిఆర్ఎస్ లో చేరిక

చౌటుప్పల్ వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ తీసుకొస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి 50 మంది యువకులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమానికి పాటు పడుతున్నందుకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బందిగా పరిణమిస్తున్న తరుణంలో దేశ ప్రజలకు ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్ పార్టీ ఆర్బిస్తున్నందున ఈ పార్టీలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో చేయడం జరిగిందని వారు తెలిపారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038